ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 26 ] [ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 4
Total No. of Questions : 26 ] [ Total No. of Printed Pages : 4

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 454-L (RS)**

**Code No. : 454-L (RS)**

# ಡಿ.ಎಲ್.ಎಡ್. ದ್ವಿತೀಯ ವರ್ಷ
# D.El.Ed. SECOND YEAR
# ಕಲಿಕೆಯನ್ನು ಅನುಕೂಲಿಸುವುದು (ಹಿ.ಪ್ರಾ.ಶಾ.)
# ಪ್ರಥಮ ಭಾಷೆ – ತೆಲುಗು
# FACILITATING LEARNING ( HPS )
# FIRST LANGUAGE — TELUGU

**(ಪರಿಷ್ಕೃತ ಪಠ್ಯವಸ್ತು)**
**(Revised Syllabus)**

ದಿನಾಂಕ : 15. 05. 2019 ]
Date : 15. 05. 2019 ]

ಸಮಯ : ಮಧ್ಯಾಹ್ನ 2.00 ರಿಂದ 5.00 ರವರೆಗೆ ] [ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 60
Time : 2.00 P.M. to 5.00 P.M. ] [ Max. Marks : 60

*ಅಭ್ಯರ್ಥಿಯ ನೋಂದಣಿ ಸಂಖ್ಯೆ*
*Register Number of the Candidate*

*సూచన :* i) ఈ ప్రశ్న పత్రంలో మూడు విభాగాలున్నాయి. ఆయా విభాగములోని సూచనలకు అనుగుణంగా ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii) సమాధానాలు స్పష్టంగా ఉండాలి. నిర్దేశించిన పరిమితిని దాటకూడదు.

iii) వర్తనీ ( Spelling ) దోషాలు, భాషా దోషాలు లేకుండా సమాధానాలు రాయండి.

## విభాగము – I

కింది ప్రతి ప్రశ్నకు నాలుగు పర్యాయ జవాబులివ్వడమైనది. ఏదేని సరైన ఒక జవాబును మాత్రం ఎన్నుకుని రాయండి. ప్రశ్నలన్నియూ తప్పనిసరి : 10 × 1 = 10

1. భాషకు తొలి రూపం ?

(A) వాగ్రూపం (B) లిఖితరూపం

(C) లేఖనం (D) పైవన్నీ

2. ప్రాచీన కాలంలో మొదట వాడబడిన లిపి ?

(A) పద లిపి (B) చిత్ర లిపి

(C) వాక్య లిపి (D) సంజ్ఞ లిపి

3. అక్షర ప్రసక్తి ఈ వేదంలో ఉంది ?

(A) ఋగ్వేదం (B) యజుర్వేదం

(C) సామవేదం (D) అథర్వణవేదం

4. తెలుగు లిపి దీని నుండి ఉద్భవించింది అని చెప్పారు ?

(A) మౌర్య లిపి (B) బ్రహ్మీ లిపి

(C) అశోక లిపి (D) చాళుక్య లిపి

5. ఉపయోగంలో లేని అక్షరం ?

(A) ఋ (B) ౠ

(C) ఌ ౡ (D) క్ష

6. ఆంధ్ర ప్రదేశ్‌లో ఎక్కువ పాఠశాలల్లో ప్రథమ భాషగా బోధిస్తున్న భాష ?

(A) తెలుగు (B) ఆంగ్లము

(C) ఉర్దు (D) సంస్కృతం

7. తెలుగుభాష సహజ స్వరూపం వేనిలో కనబడుతుంది ?

(A) సంఖ్యా వాచకాలు (B) సంబంధ నామవాచకం

(C) సర్వనామాలు (D) పైవన్నీ

8. పఠన నైపుణ్యాభివృద్ధికి ఎక్కువగా తోడ్పడునవి ?

(A) మెరుపు అట్టలు (B) చార్టులు

(C) చిత్రాలు (D) కథా చిత్రమాలికలు

9. బోర్డుపై రాసే అంశం చిన్నదైతే ఎక్కడ రాయాలి ?

(A) మధ్యలో (B) పైన

(C) కింద (D) చివర

10. మార్కర్ పెన్‌తో దీనిపై రాస్తారు ?

(A) తెల్ల బోర్డు (B) బ్లాక్ బోర్డు

(C) గ్రీన్ బోర్డు (D) ఎల్లో బోర్డు

## విభాగము – II

కింది ఏవేని ఐదు ప్రశ్నలకు జవాబును క్లుప్తంగా అరపేజీకి మించకుండ రాయండి : 5 × 2 = 10

11. బోధనను నిర్వచించుము ?

12. మంచి గ్రంథాలయం యొక్క లక్షణాలను తెల్పండి.

13. పాఠశాల యాజమాన్యం గురుంచుకోవాల్సిన ముఖ్యాంశాలు తెల్పండి.

14. రాయడం అంటే ఏమిటి ?

15. సృజనాత్మకత అంటే ఏమిటి ?

16. పాఠ్యపుస్తక పద్ధతిని తెల్పండి.

17. కథా కథనం అంటే ఏమిటి ?

18. స్వీయ చరిత్ర అంటే ఏమిటి ?

## విభాగము – III

**కింది వాటిలో ప్రతి ప్రశ్నకు మరొక పర్యాయ ప్రశ్న ఇవ్వబడింది. వాటిలో ఏదేని ఒకదానికి (a) లేదా (b) కి మాత్రం జవాబు రాయండి. జవాబు ఒక పేజీకి మించరాదు : 8 × 5 = 40**

19. a) బోధన అనగానేమి ? బోధన స్వరూపాన్ని తెల్పండి.

*లేదా*

b) ఉపాధ్యాయుడికి ఉండవలసిన సామర్థ్యాలను వివరించండి.

20. a) కథా పద్ధతి అనగానేమి ? కథా పద్ధతి ప్రయోజనాలను తెల్పండి.

*లేదా*

b) పాఠశాల ప్రార్థనశాల గురించి, ప్రార్థనను ఎంపిక చేసుకోవడంలో గుర్తుంచుకోవాల్సిన అంశాలు ఏవి ?

21. a) పాఠ్యపుస్తక ఆవశ్యకత మరియు దాని లక్షణాలను తెలియజేయుము.

*లేదా*

b) విద్యాప్రణాళిక (కరికులమ్) ను నిర్వచించి దాని లక్ష్యాలను తెలియజేయుము.

22. a) బోధనలో మానవ వనరుల ప్రాముఖ్యతను వివరించండి.

*లేదా*

b) పాఠశాల ప్రధానోపాధ్యాయుడి బాధ్యతలు లేక విధులను వివరించండి.

23. a) దృశ్య ఉపకరణాలను గురించి రాయండి.

*లేదా*

b) జానపద సాహిత్యం గురించి వివరించండి.

24. a) భాషా అభ్యాసన ప్రక్రియల గురించి రాయండి.

*లేదా*

b) భాషా ప్రయోజనాలను తెల్పండి.

25. a) మంచి రాతకు ఉండవలసిన లక్షణాలను తెల్పండి.

*లేదా*

b) వ్యాస రచన అంటె ఏమిటి ? వివరించండి.

26. a) మాతృభాష అనగానేమి ? దాని ప్రయోజనాలను వివరించండి.

*లేదా*

b) పాఠశాల నిర్వహణ ఎలా ఉండాలో వివరించండి.